

# ఆకుపచ్చని సంతకం

మోడల్ : మాధవి ఫోటో : పాల్వాయ్

"మీకు ఇంతకు ముందు చాలామంది అమ్మాయిలతో పరిచయం వుంది కదూ! " ఆల్చిప్పలాంటి కళ్ళలో అనుమానం దాచిపెట్టి అడిగింది జ్యోతి.

ఆ ప్రశ్న వినగానే నవ్వొచ్చింది నాకు.

"మీతో పర్సనల్‌గా మాట్లాడాలి" అని ఈ సాగరతీరానికి, మనుషులు ఎవరూ లేని ఈ ఏకాంత ప్రదేశానికి జ్యోతి నన్ను తీసుకువచ్చినప్పుడే అర్థమైంది – ఇటువంటిదేదో ఆమె అడగబోతోందని.

"కేవలం పరిచయం అంతే" అన్నాన్నేను – కావాలని 'పరిచయం' అన్న పదాన్ని కాస్త నొక్కి పలుకుతూ.

"నమ్మొచ్చా?" అంది జ్యోతి. ఏదైనా తాయిలం ఇస్తే 'అచ్చంగా నాకేనా' అని అడిగే చిన్నపిల్లలా అనిపించిందామె ఆ క్షణంలో.

నవ్వుతూనే 'తప్పదు' అన్నాను.

ఏదో ఆలోచనలో పడ్డట్టుగా ఆమె కొంతసేపు ఏమీ మాట్లాడలేదు. నేను ఆమెనే చూస్తూ కూర్చున్నాను.

క్షణాలు నిమిషాలుగా మారుతున్నాయి.

దూరంగా సముద్రం, ఆకాశం కలిసినట్టుగా అనిపిస్తున్న ఆ చోట ఒక పడవ చుక్కలా కనిపిస్తోంది. సూర్యుడు వీడ్కోలు చెప్పి వెళ్ళిపోతుంటే కోపంతో ఎర్రబడ్డ ఆకాశాన్ని చల్లబరచటానికన్నట్టు పడిపడిగా ఎదిగొస్తున్నాడు చంద్రుడు. పౌర్ణమి వెన్నెల అప్పుడే చల్లగా కురుస్తోంది. సముద్రంలో కెరటాలు ఒడ్డుని తాకి ఉక్కిరిబిక్కిరవుతూ అంతలోనే వెనక్కి జారుకుంటున్నాయి.

మోకాలి మీద తల ఆన్చి ఎడమ చెయ్యి పాదాల మీద పెట్టుకుని కుడిచేత్తో ఇసుకలో ఏవో పిచ్చి గీతలు గీస్తోంది జ్యోతి. ఆమెనలా చూస్తుంటే ఎన్ని యుగాలైనా అలాగే వుండిపోవచ్చనిపిస్తోంది.

ఇటువంటి సాయంత్రలు నాకు కొత్త.

కాక్‌టెయిల్ పార్టీలలో చేతులతో చేసుకునే స్నేహాలు...

ముద్దాడుతుంటే అనుభూతి సాంద్రతను తగ్గించే లిప్‌స్టిక్ రుచులు...

బిజినెస్ పేరుతో చేసే మోసాలు...

పెద్దాడమూర్తి

పక్కవాడు ఎదిగిపోతున్నాడేమో అని గంభీరమైన కోటు లోపల భాగంగా కాపురంచేసే అభద్రతా భావాలు...

అంతా ఒక కృత్రిమత్వం!

అలాంటి సాయంత్రాల నుంచి ఎవరో విసిరేసినట్టుగా ఇక్కడికొచ్చిపడ్డాను.

ఎంత బావుంది ఇక్కడ?

అంతా స్వచ్ఛంగా... సహజంగా... ప్రత్యేకించి జ్యోతి!

"ఏమిటలా చూస్తున్నారు?!" జ్యోతి ప్రశ్నతో ఆలోచనల తీగె తెగింది.

"నిన్నే" అన్నాను.

"ఎందుకు?"

"ఇలాంటి పల్లెటూరి అమ్మాయి నాకెలా పరిచయమైందా అని"

"మాదేం పల్లెటూరు కాదు" ఉక్రోషంగా అంది జ్యోతి.

"పోనీ... నువ్వు పల్లెటూరి అమ్మాయిలా అనిపిస్తావు... సరేనా" ఆమెని టీజ్ చేయడానికే అన్నానీసారి.

"యూనో... అయాం స్టడీయింగ్ ఫైనలియర్ డిగ్రీ" ఇంకా రోషంగా అంది.

"ఓకే ఓకే... నాకు తెలుసు... సారీ" జ్యోతి ఏమీ మాట్లాడలేదు.

"సారీ చెప్పానుగా... కోపం పోలేదా?" మళ్ళీ మౌనమే.

"ఏం చెయ్యమంటావ్? గుంజీలు తీసేదా?" ఒక్క నిమిషం చూసి ఆమె ఇంకా ఏమీ మాట్లాడకపోయేసరికి లేచి నిలబడి మొదటి గుంజీ తీస్తూనే ఇసుకలో బ్యాలెన్స్ కుదరక పడ్డాను.

అప్పుడు నవ్విందామె గలగలా... కడలి తరగల మరగలా...

"హమ్మయ్య... బ్రతికించావ్" అంటూ సరిగ్గా కూర్చున్నాను. అప్పటికి పూర్తిగా చంద్రోదయమైంది.

"అవునూ... ఇందాక అమ్మాయిలతో పరిచయం గురించి అడిగావు – ఎందుకని?" అడిగానామె చేతిని నా చేతిలోకి తీసుకుంటూ.

ఆమె తన చేతిని వెనక్కి లాక్కుని గోళ్ళకు వేసుకున్న రంగుని తదేకంగా చూస్తూ చెప్పింది – "మీరెక్కడో పట్నంలో పుట్టి పెరిగినవారు. అక్కడ నా కంటే అందంగా వున్నవారు, చదువుకున్నవాళ్ళు, డబ్బున్నవాళ్ళు చాలామంది వుండివుంటారు. మీరు కూడా అందం, చదువు, డబ్బు వున్నవాళ్ళు... అలా చాలామందితో పరిచయం వుండి వుండొచ్చు కదా అని"

"నిజమే! పరిచయం వుంది... కానీ, దానికీ దీనికీ సంబంధం ఏమిటి?" ఆమె అనుమానం నా కర్థమవుతూనే వుంది.

"వాళ్ళలోనే ఎవరినో పెళ్ళి చేసుకుంటారు కదా" ఈసారి మళ్ళీ నవ్వొచ్చింది నాకు.

"పరిచయం అయినవాళ్ళందరినీ పెళ్ళి చేసుకుంటారా?" అన్నాను నవ్వుతూనే!

"అలా అని కాదు..."

"మరి ఇంకెలా?"

"అంటే..." కాస్త తడబడుతూ చెప్పింది – "మరి నాతో ప్రేమ అన్నారు"

"అవును... నిన్ను ప్రేమిస్తున్నాను"

"మరి పెళ్ళి?"

"ఎవరితోనో... నాకేం తెలును?" అమాయకత్వం నటిస్తూ అన్నాను.

"నాకు తెలును... మీ మగాళ్ళ బుద్ధులు" కూర్చున్నదల్లా ఒక్క సెకనులో లేచి నిలబడి వరిగట్టి వెళ్ళిపోసాగింది. ఆమె అలా వెళ్ళిపోతుందని నేను ఊహించలేదు. వెంటనే నేనూ లేచి నాలుగు అంగల్లో ఆమెను చేరుకుని జబ్బ మీద చెయ్యి వేసి పట్టుకున్నాను.

ఆమె ఆగింది – కానీ, తల తిప్పి నా వైపు చూడలేదు.

"జ్యోతీ" నెమ్మదిగా అన్నాను. ఆమె పలుకలేదు.

ఆమెకు దగ్గరగా జరిగాను. చుబుకంపై చేయి వేసి తల పైకెత్తాను.

వెన్నెల వెలుగులో ఆమె కళ్ళలో నీటి ముత్యాలు మెరిశాయి. కదలిపోయాను నేను.

బుక్కున పెదవులతో ఆమె కళ్ళు తుడిచాను.



గురజాడ వీథి శీర్షికలో
సీనియర్
రచయిత(త్రు)ల
కథలు
అతి త్వరలో

1. పెద్దిభొట్ల సుబ్బరామయ్య
2. చందు సోంబాబు
3. అల్లం రాజయ్య
4. కె.కె. మీనన్
5. కొమ్మిడి మత్స్యేంద్ర రెడ్డి
6. దాట్ల నారాయణమూర్తి రాజు
7. మధురాంతకం నరేంద్ర
8. కె. సుభా
9. కాకాని కమల
10. రాపేటి రామకృష్ణారావు
11. వసుంధర
12. గోవిందరాజు సీతాదేవి

ఆమె శ్వాస నా గడ్డాన్ని వెచ్చగా తాకుతోంది. ఇక ఆగలేకపోయాను.

సంపెంగలాంటి ఆమె నాశికపై సుతారంగా పెదవులాన్చాను. కిందకు దిగబోతుంటే 'వద్దు' అందామె.

"జ్యోతి... ఐ లవ్ యూ... రియల్లీ ఐ లవ్ యూ... నేను పెళ్ళంటూ చేసుకుంటే నీలాంటి అమ్మాయి కావాలనే ఇన్నాళ్ళూ ఆగాను. నేను నిన్నే పెళ్ళి చేసుకుంటాను" చాలా నెమ్మదిగా... గుసగుసగా... కానీ, స్పష్టంగా చెప్పాను.

ఆమె ఒక్క క్షణం నా కళ్ళలోకి చూసింది.

వెంటనే రెండు చేతులతో నన్ను తోసేసింది. ఇసుకలో పడ్డాను. నేను ఊహించనంత వేగంతో ఆమె నా మీదకు వంగి నా చెంపపై తన రెండు పెదవులతో వేడి ముద్ర వేసింది.

వెంటనే లేడిపిల్లలా పరుగులుతీస్తూ గట్టిగా అరిచింది –

"గుడ్‌నైట్... స్వీట్ డ్రీమ్స్"

xxx


ఆ రాత్రి నాకు నిద్ర పట్టనే లేదు. జ్యోతి గురించే ఆలోచన. పది రోజులైంది నేను ఇక్కడకు వచ్చి.

ఇది నా స్వగ్రామమే అయినా ఏనాడూ ఇన్నాళ్ళు వున్నది లేదు. మొదట్లో చదువు కోసం, ఆ తర్వాత జీవితంలో స్థిరపడటం కోసం, బిజినెస్ పనుల మీద అంతా సిటీలోనే గడిచిపోయింది.

## పాతఖాతా

జూహీచావ్లా పాత ప్రియుడు అమీర్‌ఖాన్‌కి దశ తిరిగినట్టుంది. రాజాహిందూస్థాని హిట్ ఇచ్చిన కిక్‌తో ఎడాపెడా ఎదిగిపోతాడనుకున్న అమీర్ ఆ తర్వాత ఎంచేతో చప్పబడిపోయాడు. చివరికెవరో జ్యోతిషమిత్రులు అమీర్‌ని పిలిచి పాత ప్రియురాలి హస్తవాసి మంచిది. వీలయితే ఇంకో సినిమా చేస్కో! అని సలహా ఇచ్చారట. దాంతో డైరెక్టర్ ఇంద్రకుమార్‌ని పట్టుకొని 'ఇష్క్' సినిమాలో నటించాడు. పాత లవ్ సూపర్ హిట్ కావడం అమీర్ తలరాత అయిందట. మళ్ళీ జూహీ, అమీర్‌లు మంచిఫ్రెండ్స్ అయిపోయారట.

మీ తల ఒక రాతిబండ కాదుకదా!
అన్ని కెమికల్ షాంపూలు
మీ తలకు పట్టిస్తే ఎలా?



మృదువైన మీ చర్మాన్ని, శిరోజాలని కెమికల్స్‌తో బాధించకండి. షాంపూలయినా, సాధారణ హెర్బల్ పౌడర్‌లయినా ఒకటే. అందుకే మీ శిరోజాలకు, చర్మ సంరక్షణకు కావాలి, సహజ వనమూలికల సద్గుణ సమ్మేళనం - ధరణి ఇందులో వుంది శ్రేష్టమైన సపిండస్ ట్రిఫోలియాటిస్.

ధరణి
• హెర్బల్ పౌడర్ • ఆర్గానిక్ పౌడర్

Mktg. Office: Dharani Forestry & Orchards Limited.
Hyderabad - 500 014. A.P. Ph: 040-7534121 Fax: 040-7530693

PROGRES

First Time in India FARM TO HOME Eco-Friendly Herbal Powder

నాన్నగారు వున్నన్నాళ్ళూ ఇక్కడ ప్రాపర్టీస్ అన్నీ ఆయనే చూసుకునేవారు. ఆయన పోయాక నేను ఇక్కడి వ్యవహారాలు సరిగ్గా చూసుకోలేక – ప్రాఫిట్టో, లాసో కూడా తెలీని పరిస్థితి.

అందుకే అయినకాడికి అమ్మేసి మొత్తానికి ఈ ఊరితో సంబంధం దాదాపు తెంచేసుకుందామనే వచ్చాను. అమ్మ కూడా నా పనుల వత్తిడి చూసి ఇక్కడి ఆస్తుల అమ్మకానికి సరేనంది.

బస్సు దిగి ఈ ఊర్లో నడుస్తుంటే మట్టి వాసన ఏదో ఆత్మీయమైన పరిమళంలా హత్తుకుంది. మోడుగా, నాటుగా వున్నా ఇక్కడి మనుషుల ప్రవర్తనలోని స్వచ్ఛత, నిర్మలత నన్నెంతగానో ఆకట్టుకున్నాయి. మా ఆస్తుల వ్యవహారం చూసే – మా నాన్నగారి ఆత్మీయుడు రాఘవాచారిగారి ఇంట్లో మకాం పెట్టాను. నిజానికి నా షెడ్యూల్ ప్రకారం ఇక్కడ నేను ఉండాల్సింది రెండు రోజులే. కానీ, సిటీల్లోలా ఇక్కడి పనులు వెంటనే సెటిలైపోవు. అక్కడ నోటు చేతులు మారితే పనైపోతుంది. కానీ, ఇక్కడ అలా కాదు. గౌరవాలు, అభిమానాలు, ఆత్మీయతలు అన్నింటినీ మించి సెంటిమెంట్స్ ఎక్కువ.

వచ్చిన దగ్గర నుంచి రాఘవాచారిగారితో సహా ఊర్లో అందరూ నాకు చెబుతూనే వున్నారు. నేను వాళ్ళకి తెలీకపోయినా, నాన్నగారి జీవిత ప్రస్థానంలో వీళ్ళంతా సహప్రయాణీకులేగా!

"మిమ్మల్ని చూస్తుంటే మీ నాన్నగారే గుర్తొస్తున్నారు. ఇక్కడి ఆస్తులు, భూములు అమ్మేసి బంధం తెంచేసుకోకండి బాబూ! ఎప్పుడైనా జీవితంలో అలసిపోయినప్పుడు ఇక్కడకు వచ్చి 'ఇది నా ఊరు' అనుకుంటే ఎంత హాయిగా వుంటుందో ఒకసారి ఊహించుకోండి" మాటలు వేరైనా, దాదాపు అందరూ నాకు చెప్పిన భావం ఇదే!

కానీ నేను ససేమిరా ఒప్పుకోలేదు.

చివరికి రాఘవాచారిగారు "నీ ఇష్టం... మిగిలినవి మాట్లాడుతాను" అంటూ ఆ పనుల మీద తిరుగుతున్నారు.

నాకు కూడా సిటీ వెళ్ళిపోయి తర్వాతెప్పుడో ఇక్కడకు రావచ్చనిపించింది.

## అదిరేటి ముద్దు...

సన్నీడియోల్ మహాముదురు ప్రేమికుడు. డింపుల్ కపాడియాతో ఎప్పటి నుంచో చెమ్మాచెక్కా ఆడుతున్న సన్నీ ఈ మధ్య నో అడుగుముందుకేశాడు. 'లండన్' సినిమా షూటింగ్‌లో డింపుల్‌ని హామ్ అని పలకరించి వందమంది వున్న యూనిట్ ముందు లిప్‌కిస్ పెట్టాడట. పైగా పావుగంట సేపు. ఆ దెబ్బకి షూటింగ్ ఆపేసి సన్నీడింపుల్ ముద్దుసీన్‌ని ముగ్ధమనోహర దృశ్యంగా భావించి జనం చూస్తూ వుండిపోయారట. నో పక్క అక్షయ్‌కుమార్‌తో డింపుల్, రవీనాతో సన్నీ, నేస్తు కలిపిన నేపథ్యంలో ఈ ముద్దు పాత పద్దుగా నమోదయి జనాన్ని అలరించిందట.

ఆ మాట రాఘవాచారిగారితో చెబుదామని పక్క ఊరు వెళ్ళిన ఆయన కోసం వెయిట్ చేస్తూ ఇంటి ముందు వరండాలో కూర్చోని ఏదో పుస్తకం చదువుకుంటున్నాను.

ఇంతలో–

మువ్వల పట్టీల సవ్వడి వినిపించింది.

లయబద్ధంగా వినవస్తున్న ఆ అడుగుల సవ్వడి చూడబోయే ఒక మహాద్భుత సౌందర్యానికి సంకేతంగా అప్పుడు నాకనిపించలేదు కానీ జరిగింది అదే! ఆకుపచ్చని పరికిణీ, అదే రంగు జాకెట్టుపై తెలుపు రంగు ఓణీ వేసుకుని ఇంట్లో నుంచి బయటకు వస్తోంది – ఆమె.

ఆమె ఎవరో నాకు అర్థం కాలేదు. రాఘవాచారిగారి పిల్లలు నాకు తెలుసు. నేను వరండాలో కూర్చొని వుండగా ఈమె లోపలకు వెళ్ళలేదు. బహుశా నేను ఇందాక నిద్రపోతూండగా వచ్చి వుండాలి అనుకున్నాను.

ఆమె బయటకు వచ్చేసింది. ఒక్క క్షణం నా వైపు చూసి వరండా మెట్లు దిగి వెళ్ళబోతుంటే లోనుంచి రాఘవాచారిగారి భార్య పిలుపు వినిపించింది –

"అమ్మా... జ్యోతి" అంటూ.

"ఏంటత్తయ్యా" అంటూ ఆగిందామె.

'ఆమె పేరు జ్యోతి అన్న మాట' అనుకున్నాను.

ఆవిడ బయటకు వచ్చి ఏదో చెప్పింది.

ఈమె ఏదో అంది. నాకు వినపడలేదు.

ఆమెను చూసిన వెంటనే ఆమె అందం గురించో, ఆమెలోని ఆకర్షణ గురించో నా మనసులో ఏ భావం కదలలేదు. కానీ – "జీవితంలో స్థిరపడ్డావు... పెళ్ళి వయసు వచ్చింది... నీకు నచ్చిన ఎవర్నైనా పెళ్ళి చేసుకోవచ్చు కదా!" అని రోజూ అమ్మ చెప్పే మాట గుర్తువచ్చింది.

అది గుర్తుకి రాగానే ఊరు వెళ్ళిపోవాలన్న ఆలోచన విరమించుకున్నాను.

ఆమెతో నేను మాట్లాడి – కుదరకపోతే రాఘవాచారిగారితోనైనా సరే విషయం చెప్పి జ్యోతిని అమ్మకి కోడలిగా తీసుకెళ్ళాలన్న నిర్ణయానికి వచ్చేశాను.

అయితే – ఆ మరుసటి రోజే అనుకోకుండా పరిచయమైంది జ్యోతి.

రాఘవాచారిగారు మామూలుగా ఎక్కడికో వెళ్ళారు. వాళ్ళింట్లో వాళ్ళంతా కూడా తెలిసిన వాళ్ళింట్లో ఏదో ఫంక్షన్‌కని వెళ్ళారు.

నేను పుస్తకం చదువుకుంటూ కూర్చున్నాను. కానీ, మనసులో ఏదో మూల నిన్నటిలా జ్యోతి వస్తే బాగుండునన్న ఫీలింగ్ వుంది.

నేను అనుకుంటున్నట్టుగానే ముందు మువ్వల పట్టీల సవ్వడి వినిపించింది. ఆ తర్వాత జ్యోతి వచ్చింది.

"అత్తయ్యా" అంటూ లోనికి వెళ్ళబోయిన జ్యోతితో "ఆవిడ బయటకు వెళ్ళారు" అన్నానేను.

"ఎక్కడికి?" అందామె. చెప్పాను.

"సరే... నేను వెడతాను" వెనుతిరిగిందామె.

"ఎవరొచ్చారని చెప్పేది?" సంభాషణ పొడిగించటానికి అన్నాను.

"జ్యోతి వచ్చిందని చెప్పండి"


"మీ పేరు జ్యోతా?"

అవునన్నట్టుగా తలాడించిందామె. ఆ సమయంలో ఆమె చెవిలోలాకులు గమ్మత్తుగా కదిలాయి.

"బాగుంది" అన్నాను.

"థాంక్స్" అంటూ కదలబోయిందామె.

"ఒక్క క్షణం..." అంటూ నేను కుర్చీలో నుంచి లేచి "ఈ ఊరొచ్చి నాలుగు రోజులైంది. ఎప్పుడూ ఈ పుస్తకాలు చదివి బోర్ కొడుతోంది. కాసేపు కంపెనీగా కూర్చోకూడదూ... ఈ రోజు మీ అత్తయ్యావాళ్ళు కూడా రావొచ్చు" అన్నానామెతో. ఆమె నా వైపు విచిత్రంగా చూసింది. ఏమనుకుందో ఏమోకానీ కూర్చుంది.



మొదట నిడియంగా మాట్లాడడం మొదలుపెట్టిన జ్యోతి కొద్ది క్షణాల్లోనే ఆత్మీయులతో సంభాషణలా వడివడిగా, గలగలా మాట్లాడేయసాగింది. నేను శ్రోతనే అయ్యాను. మాట్లాడుతున్నప్పుడు తెలుగు అక్షరాల ఒంపులా అందంగా కదులుతున్న ఆమె చిన్ని పెదవులని చూస్తూ కూర్చున్నాను తప్ప నిజానికి నేనేం విన్నానో నాకే తెలీదు. నుదుటి మీదకు పడ్డ ముంగురులని కుడిచేత్తో అలవోకగా వెనక్కి తోసుకుంటూ –

"మీరేం మాట్లాడడం లేదేమిటి?" అందామె.

"వింటున్నాను" అన్నాను.

"అంత గొప్ప విషయాలా...?" అంటూ నవ్వింది. ముత్యాల దండ తెగినట్టనిపించింది. ఆ తర్వాత ఇద్దరం చాలా సేపు మాట్లాడుకుంటూ కూర్చున్నాం. ఇంతలో రాఘవాచారిగారు వచ్చి అంతకు ముందే పరిచయమైన మా ఇద్దరినీ ఒకరినొకరికి పరిచయం చేశారు.

అదయ్యాక – "నీ పని రేపు, ఎల్లుండిలో అయిపోవచ్చు" అన్నారు నాతో. ఆ మాట నాకు అరుచిగా అనిపించింది.

"అయితే రెండు రోజుల్లో వెళ్ళిపోతారన్నమాట" అంది జ్యోతి.

"వెళ్ళకపోతే ఆయన పనులన్నీ ఆగిపోవూ... అసలిన్నాళ్ళు వుండడమే చాలా కష్టం అనుకుంటాను" అన్నారు రాఘవాచారిగారు.

"అదేం లేదండీ... నిజానికి ఇక్కడ నాకు చాలా బాగుంది. ఈ ఊరు నాకు బాగా నచ్చింది కూడా"

"అదెప్పటి నుంచీ" చమత్కారంగా అన్నారు రాఘవాచారిగారు.

ఆయనకు సమాధానం చెప్పలేదు నేను. ఆయన లోపలకు వెళ్ళాక జ్యోతితో చెప్పాను – "నిన్న నిన్ను చూసిన దగ్గర నుంచీ" అని.

అయితే, ఆ తర్వాత రెండ్రోజులకి ఆస్తుల అమ్మకానికి సంబంధించి రాఘవాచారిగారు తెచ్చిన అగ్రిమెంట్స్ అన్నింటినీ చించేస్తూ "నేను వీటిని అమ్మదల్చుకోలేదు" అని ఖచ్చితంగా చెప్పినప్పుడు ఆయనకు అర్థమై వుంటుంది – ఈ ఊరు నాకెందుకు నచ్చిందో!"

"నీ కిష్టమైతే వాళ్ళ నాన్నగారితో మాట్లాడుతాను" అన్నారాయన.

"ముందు జ్యోతి ఇష్టం తెలుసుకోనీండి" అన్నాన్నేను.

ఆ సాయంత్రమే జ్యోతిని అడిగాను – "నన్ను పెళ్ళి చేసుకుంటావా?" అని.

ఇదిగో – ఈ రోజు సాయంత్రం పర్సనల్‌గా మాట్లాడతానని బీచ్‌కి తీసుకువచ్చింది. ఒక పిల్ల తెమ్మెర ఒంటిని మృదువుగా స్పృశిస్తే – జ్యోతి ఇందాక వెడుతూ వెడుతూ ఇచ్చిన తీపి కానుక గుర్తొచ్చింది. చెంపని చేత్తో తడుముకున్నాను. నోటికే కాదు – చేతికి తీపి తగిలిన భావన.

ఆలోచనల నుంచి ఉలిక్కిపడి టైమ్ చూసేసరికి తెల్లవారుజాము నాలుగు గంటలైంది. ఈ రోజే నేను బయలుదేరి సిటీ వెళ్ళాలి.

xxx

"మీకు ఇంతకు ముందు ఇంతమంది అమ్మాయిలు పరిచయం వున్నారా?" ఆల్చిప్పల్లాంటి కళ్ళలో అనుమానం ప్రకటిస్తూ అడిగింది జ్యోతి.

"అవును" అన్నాన్నేను.

అది మా మేరేజ్ రిసెప్షన్ పార్టీ. ఒక పెద్ద స్టార్ హోటల్లో చాలా గ్రాండ్‌గా జరుగుతోంది. నా బిజినెస్ సర్కిల్‌లో ఆడామగా చిన్నా పెద్దా చాలామంది వచ్చారు. అమ్మ అందరినీ పలుకరిస్తూ ఆనందంగా తిరుగుతోంది.

ఆ ఆడవాళ్ళలో చాలామంది నన్ను పెళ్ళి చేసుకుందామని అనుకున్నారు కూడా! కొందరు డైరెక్టుగా అడిగితే, ఇంకొందరు కామన్ ఫ్రెండ్స్ ద్వారా ప్రపోజల్స్ పంపారు. అన్నింటికీ నా చిరునవ్వే సమాధానం అయింది.

"విష్ యూ హ్యాపీ మేరీడ్ లైఫ్" ఎవరో వచ్చి నన్ను, జ్యోతిని విష్ చేశారు.

"థాంక్యూ" అన్నాన్నేను.

"ఇందాక నేనొక విషయం అడిగాను" అంది జ్యోతి గెస్టులు పక్కకి వెళ్ళగానే.

"ఉష్..." అన్నాన్నేను.

"ఏమిటి?"

"అది విను"

మా వెనుకగా ఇద్దరు అమ్మాయిలు మాట్లాడుకుంటున్నారు – నా గురించే.

"అతన్ని పెళ్ళి చేసుకోమని నేను అడిగాను. నేనే కాదు – ఇక్కడున్న వాళ్ళలో చాలామంది అడిగే వుంటారు. కానీ, ఎవరినీ చేసుకోకుండా ఇలాంటి పల్లెటూరి అమ్మాయిని చేసుకున్నాడేమిటి?"

రెండో అమ్మాయి ఏమందో వినబడలేదు.

"విన్నావా" అన్నాను జ్యోతితో. ఆమె తలాడించింది.

"ఎందుకో నీకు తెలుసా?" అడిగాను.

"చెప్పండి" అంది జ్యోతి.

"ప్రేమంటే తోటలోకి వసంతం వచ్చి ఆకుపచ్చని సంతకం చేసినట్టుగా వుండాలి కానీ, ఫ్లవర్‌వాజ్ మీద పన్నీరు చిలకరించినట్టుగా కాదు. ప్రేమంటే – తెల్లవారు జామున మంచులో తడిసిన మల్లె మొగ్గ విచ్చుకున్నంత సహజంగా వుండాలి కానీ ఒంటికి సెంట్ రాసుకున్నట్టుగా కాదు.

"చెప్పండి" మళ్ళీ అంది జ్యోతి.

ఇవేవీ ఆమెతో చెప్పలేదు నేను.

"ఆకుపచ్చని సంతకం" అన్నాను చెంప తడుముకుంటూ!

## చిత్ర–వి'చిత్రం'

అభిమానం అంటే అలావుండాలి! మాధురీదీక్షిత్ వీరాభిమాని చిత్రకారుడు ఎం.ఎఫ్. హుస్సేన్ మాధురీతో నో 'కళాత్మక' చిత్రాన్ని తీయడానికి సన్నారంగంలోకి దిగిపోయాడు. అసలే ఫ్లాపుల వూబిలో కూరుకున్న మాధురికి ఇది భలేఛాన్సులా అగుపించింది. ఈ చిత్రంలో కమల్‌హాసన్‌ని హీరోగా పెట్టడానికి తీవ్రంగా మాధురీ రికమెండ్ చేసిందట. ఉత్తరాది, దక్షిణాది భాషలన్నిటిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తారట!



## డిం'ఫుల్' బాటిల్

డింపుల్ కపాడియా ఈ మధ్య తెగ రెచ్చిపోతోంది. షూటింగ్ గ్యాపులలో మేకప్ రూంలో జేరి సినిమా ప్రధాన టెక్నీషియన్స్‌ని పిలిచి మందుకొట్టడం, పేకాడడం చేస్తోందట. కుర్ర హీరోయిన్లకు సమఉజ్జీగా ఎదగడానికి అచ్చు వాళ్ళ లాగే ప్రవర్తిస్తూ అందరితో కలువుగోరుగా పోతోందట. "మనీషాకేనా మందుకొట్టడం తెలిసింది. నాకూ తెలుసు!" అంటూ పెగ్గుమీద పెగ్గు బిగిస్తోందట జవంతో డింపుల్!